# 5

# దేవుని పేరేమి?

"దేవత" ("god") అనే పదానికి ఆరాధింపబడు వస్తువు అని అర్థం. అదే దేవుడు (God) అని చెప్పినప్పుడు, ఒకే సత్యవంతుడు సజీవుడైన దేవుని సూచిస్తుంది. దేవతలనబడినవి అనేకములున్నను "మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము" (1 కొరింథీ. 8:5, 6). పరలోకపు తండ్రి యొక్క వ్యక్తిగతమైన పేరు ఆయన నిర్గమ. 3:15లో తెలిపాడు: "యెహోవా [YHWH] ... నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థక నామము." దేవుడు ఈ నాల్గు అక్షరాలను "YHWH" ఎలా ఉచ్చరించాడో (సాంకేతికంగా "Tetragrammaton") తెలియబడనిది. అయితే, వాటి భావం ప్రకాశిస్తుంది.

ఉచ్చరణ "యెహోవా" అయ్యున్నట్టయితే "ఆయన ఉండునట్లు చేయువాడు" అని అర్థం. అది దేవుని సృష్టింపగల శక్తి యొక్క ప్రకటన. అలాటి ఒక Being ఉన్నందుకు మనం ఎంత కృతజ్ఞతగలవారం! జీవించియుండడానికి మనం సంతోషిస్తాం. మరియు ఆయన సృజింపగల శక్తి లేకుండ మనం ఉండగలిగే వారం కాదు. "శాశ్వతుడైన దేవుడు నీకు [మనకు] నివాసస్థలము, నిత్యముగనుండు బాహువులు నీ (మన) క్రింద నుండును" (ద్వితీయో. 33:27).

ఆ నాల్గు అక్షరాల ఉచ్చరణ "యెహోవా" అయ్యుంటే, "ఆయన ఉంటునే ఉంటాడు" అని అర్థం, అది ఆయన అనంతానికి, ఆయన స్వయం సమృద్ధికి (చాలినతనానికి) మరియు ఆయన స్వాతంత్ర్యానికి ప్రకటనయై ఉంటుంది. "నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెషయా 44:6); "యుగయుగములు నీవే దేవుడవు" (కీర్తన. 90:2). ఆయన ఎలా వచ్చాడో వివరించడానికి మన పరిమితియైన మనస్సులకు అసాధ్యమైయుంటుంది (హెబ్రీ. 11:6), అయితే ఆయన ఉన్నాడే అందుకు మనం ఎంత కృతజ్ఞతగలవారమై ఉండాలి – ఆయన ఉండియున్నాడు, ఉన్నాడు, ఉండబోతాడు! మనం ఉనికిలో లేకుండ అంతరించము అనే నిరీక్షణ ఆయన మీద ఆధారపడియుంది. ఆయన ఉంటూనే ఉండి, ఆయన మనలను ప్రేమిస్తున్నట్టయితే, మనం కూడా నిత్యముంటామనే నిరీక్షణ ఉంటుంది. "నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు" (యోహాను 14:19).

బైబిలు ప్రకారం, దేవుని వ్యక్తిగతమైన పేరును ఉచ్చరించిన మానవ జీవి – హవ్వ: కయీను యొక్క జన్మను ప్రకటించుతూ "యెహోవా [YHWH] దయవలన నేనొక కుమారుని కంటిని" (ఆది. 4:1). ఆమె మనుమడైన ఎనోషు యెహోవా [YHWH] నామమున ప్రార్థించాడు (ఆది. 4:26). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, మరియు యితరులు ఆ నామాన్ని ఉచ్చరించారు (ఆదికాండం 14:22; 15:2; 24:27; 26:28; 27:27; 28:16; 30:24; 31:49), అయితే ఆ నాల్గు అక్షరాలలో YHWH చుట్టబడియున్న గొప్ప అర్థం వారిలో ఎవరికిని తెలియదు (నిర్గమ. 6:3 చూడు). ఆ నాల్గు అక్షరాల (Tetragrammaton) ప్రాముఖ్యతను దేవునిచే వివరింపబడిన తొలి మనిషి మోషే: "ఉన్నవాడను అనువాడను," "నేను ఉన్నాను ఎందుకంటె నేను

ఉన్నాను" (నిర్గమ. 3:14). దేవుడు తన సొంత వ్రేలితో రాతిమీద వ్రాసినప్పుడు తన పవిత్ర నామానికి గౌరవాన్ని నియమించాడు: "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపు వానిని నిర్దోషిగా ఎంచడు" (నిర్గమ. 20:7).

"ఆ నామాన్ని" దూషించిన మనుష్యుడు (లేవీయ. 24:11, 16) రాళ్లతో కొట్టి చంపబడ్డాడు. ఆ సంఘటననుండి "ఆ నామము" మానవ పెదవుల మీద ఉండకూడనంత పవిత్రమైనదనే "మూఢ" నమ్మకం బయలుదేరింది. ఏదియెలాగున్నా, ఆయన నామము పలుకకూడనిదిగా దేవుడు చేయలేదు; అది పరిశుద్ధంగా ఉంచాలని మాత్రమే ఆయన ప్రత్యేకించి చెప్పాడు. అయినప్పటికిని, "YHWH" యెహోవా అనే నామం ఎక్కడ వచ్చినా అక్కడ (LORD) **ప్రభువు** అని పెట్టే అలవాటును హెబ్రీయులు పెంపొందించు కున్నారు. తత్ఫలితంగా, ముందుగా ఎరిగియున్న సరియైన ఉచ్చరణ మానవ జ్ఞానంనుండి అంతరించింది. ఈనాటివరకు దేవుడు తొలిగా ఆ నాలుగు అక్షరాలను మోషేకు ఎలా ఉచ్చరించాడో ఎవనికిని తెలియదు.

ఆయన యేసుని లోకంలోనికి పంపినప్పుడు, "తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని" తండ్రి అభీష్టమయ్యింది, కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు అనే తీర్మానమయ్యింది (యోహాను 5:23). తత్ఫలితంగా, నేడు – క్రొత్త నిబంధన క్రింద – "ప్రభువైన యేసు పేరట" సమస్తాన్ని చేయాలి (కొలస్సీ. 3:17). క్రైస్తవ యుగంలో "YHWH" అనే నామమునకు బదులుగా యేసు నామమును ఉంచి, "ప్రతి నామమునకు పైనామము"గా దాన్ని నిలపడం తండ్రికి అభీష్టమయ్యింది (ఫిలిప్పీ. 2:9).

నూతన యూగారంభపు తొలి దినమున, ఆత్మ, – ప్రేరేపితుడైన పేతురు మారు మనస్సు బాప్తిస్మములనేవి YHWH అధికారంవలన కాకుండ, "యేసు క్రీస్తు నామమున" ఆజ్ఞాపించాడు (అపొ. 2:38). సమరయలో ఫిలిప్పు యొక్క సువార్త ప్రకటన YHWH నామమున కాకుండ, "యేసు క్రీస్తు నామమున" జరిగింది (అపొ. 8:12). నిజంగా, "ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ. 4:12).

"YHWH" అనే నాలుగు అక్షరాలుగల దేవుని పేరును హెబ్రీ పండితులు భాషా లిపిలోనికి మార్చుకొనక ముందు వారు "JHVH "గా వ్రాశారు. అనేక సంవత్సరాలు అ మాట యొక్క ఉచ్చరణ జాగ్రత్తగా తప్పించబడి, దాని స్థానంలో "LORD" అనే పదం వినియోగించబడింది. ఆ కాలమందు, 1518లో, పెట్రస్ గాలిటినస్ అనే పేరుగల ఒకనికి పదాల కలయిక అనే అలోచన వచ్చింది. ("Lord") ప్రభువు అనే హెబ్రీ పదం నుండి అచ్చు అక్షరాలను తీసికొన్నాడు "JHVH" అనే అక్షరాల్లోనికి చొప్పించాడు. "e" "o" మరియు "a" అనే అచ్చులను "JHVH" అనే అక్షరాలకు ఒక్కొక్క దాని ప్రక్క ఒక్కొక్కొటిని ఉంచడంవలన "Jehovah" అనే పదం తొలిగా వ్రాయబడింది. "Jehovah" (యెహోవా) అనే పదం బైబిలుకు సంబంధించిన పదం కాదని అనేక మంచి ప్రజలు గ్రహించరు. 1518 పూర్వం వినిపించని మనిషి చేసిన మిశ్రమ జాతి పదమది. [1]

"అంతర్జాతీయ బైబిలు విద్యార్థులు" అని పిలువబడే ఉత్సాహ పూరితులగు మోసపోయిన ఒక తెగ 1931లో (కొలంబస్, ఓహియోలోని సమావేశం) వారి పేరు "యెహోవా సాక్షులుగా" మార్చుకున్నారు. బైబిలు సంబంధం కాని వారు వాడుకుంటున్నట్టు వారికి తెలియలేదు, అయితే, "యెహోవా" అనే పేరును ప్రతి నామముకంటె పై నామంగా వారు గౌరవించనారంభించారు.

యేసుకంటె యెహోవాను ఘనపరచాలని వారు పూనుకున్నారు. "YHWH" నుండి తెచ్చిన "యెహోవా" అనే పదం రమారమి 6,823 సార్లు పాత నిబంధనలో కన్పించినా, అలాటిది క్రొత్త నిబంధనలో ఒక్కసారైనా కన్పించదు. బైబిలు అంతటి ప్రకారం నడవాలని యెహోవా సాక్షులు చెప్పుకొంటున్నందున, క్రొత్త నిబంధన లేఖకులు "యెహోవా" అనే పేరు ఉపయోగించక పోవడంతో ధర్మ సంకటంలో పడ్డారు. బైబిలును తాము సొంతంగా తర్జుమా చేసికొనడంవలన ఈ ధర్మ సంకటం నుండి వారు బయటపడ్డారు – క్రొత్త నిబంధనలోనికి "యెహోవా" అనే పేరును 237 సార్లు తెగువగలవారై చొప్పించారు.

క్రొత్త నిబంధన యుగంలో కుమారుని ఘనపరచాలని కోరిన దేవుడు ఈలాటి కల్పనలతో ఆనందించాడు. తాను కోరుకున్న విధంగా ఆయన క్రొత్త నిబంధనను వ్రాయించుకున్నాడు, అన్నిటిలో, ఆయన తన కుమారునికి ప్రాముఖ్యత నిచ్చాడు (కొలస్సీ. 1:18). తాము "క్రైస్తవుల"ని పిలిపించుకొంటూ సకల జనులు క్రీస్తును ఘనపరచాలని దేవుడు నేడు కోరుకొంటున్నాడు (1 పేతురు 4:16). "క్రీస్తు" పేరు లేకుండ "క్రైస్తవులనే" పేరేలేదు. "ప్రభువైన యేసు క్రీస్తు నామమున" తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప వలసిందిగా నేడు మనుష్యులందరు ఆజ్ఞాపింపబడ్డారు (ఎఫెసీ. 5:20).

---

సూచన

[1]A. B. Davidson, *The Theology of the Old Testament* (New York: Scribner, 1926), 47. Petrus Galitinus was a confessor of Leo X.